క్లుప్తంగా

పంచాయతీల పురోగతిపై శిక్షణ



మాట్లాడుతున్న ఎంపీడీఓ

బుచ్చినాయుడుకండ్రిగ: పంచాయతీల పురోగతి 2.0 సూచికపై మంగళవారం ఎంపీడీఓ వెంకటరత్నమ్మ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు, గ్రామ సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులకు శిక్షణ సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ చిరంజీవి పాల్గొన్నారు.

సహజ వనరులను కాపాడండి



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నేతలు

తొట్టంబేడు: మండల పరిధిలో సహజ వనరులు ఇసుక, మట్టిని కాపాడాలని వైఎస్సార్‌సీపీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు తహసీల్దారు భారతిని కోరారు. మంగళవారం ఆమెను పార్టీ నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు కోగిల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు శిక్షణ



మాట్లాడుతున్న సీనియర్ అసిస్టెంట్

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం పోలింగ్‌స్టేషన్‌ల బూత్ లెవెల్ అధికారులకు తహసీల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ నాగరాజురెడ్డి శిక్షణ ఇచ్చారు. డేటా ఆపరేటర్ కిరణ్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.50వేల విరాళం



విరాళం ఇస్తున్న సీతామహాలక్ష్మి దంపతులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకానికి ద్రాక్షారామంకు చెందిన సీతామహాలక్ష్మి రూ.50వేలు విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాతలకు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించారు.

అభివృద్ధి సూచికను అప్రమత్తంగా నిర్వహించండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ

సత్యవేడు: పంచాయతీల అభివృద్ధి సూచికను అప్రమత్తంగా నిర్వహించాలని ఎంపీడీఓ పి.త్రివిక్రమరావు కోరారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక తయారీపై పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిసోర్సు పర్సన్లు మణికంఠ, పూర్ణచంద్ర, రెవెన్యూ పాల్గొన్నారు.

విద్యాసామగ్రి వితరణ



విద్యాసామగ్రి ఇస్తున్న దాతలు

తొట్టంబేడు: తంగేళ్లపాళెం మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో మంగళవారం గుడ్లూరు కార్తీక్, కాంబ్లీ సహకారంతో రూ.20వేలు విలువ చేసే విద్యాసామగ్రిని విద్యార్థులకు వితరణ చేశారు. ఎంఈఓ భారతి, హెచ్ఎం మురళి, పాఠశాల కమిటీ అధ్యక్షురాలు అరుణ సర్పంచ్ చెంచుకృష్ణమనాయుడు, గుడ్లూరు మోహన్‌నాయుడు, భాస్కర్ పాల్గొన్నారు.

డెంగీపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

రేణిగుంట: స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో మంగళవారం డెంగీ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య, ఎంపీహెచ్‌ఓ నాగరాజు, డీపీఎంఓ ముని సుబ్బరామిరెడ్డి, సూపర్‌వైజర్ శివశంకర్, హెల్త్ అసిస్టెంట్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

క్షతగాత్రులకు చికిత్స

శ్రీకాళహస్తి: పట్టణంలో ఆదివారం రాత్రి జరిగిన ఘటనలో గాయపడ్డ మంచినీళ్లగుంట వాసులు రోహిత్, ధనుష్, 1వ వార్డుకు చెందిన భాను, కిరణ్, చరణ్ స్థానిక ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం రాత్రి ప్రభుత్వాస్పత్రి వద్ద జరిగిన ఘటనలో వీరు గాయపడ్డారు. పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నారు.

మహానేతకు ఘన నివాళి

- ఘనంగా వైఎస్సార్ జయంతి
- వాడవాడలా సేవా కార్యక్రమాలు



శ్రీకాళహస్తిలో నివాళులర్పిస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు



సత్యవేడు: కేక్ కట్ చేస్తున్న నూకతోటి రాజేష్, నేతలు

శ్రీకాళహస్తి: పట్టణంలో వైఎస్సార్ సర్కిల్ వద్ద శ్రీకాళహస్తీశ్వర ఆలయ మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పగడాలరాజు, షేక్ సిరాజ్ బాషా, పఠాన్ ఫరీద్, శివయాదవ్, శ్రీవారి సురేష్, కంటా ఉదయ్ కుమార్, మున్నారాయల్, బుల్లెట్ జయశ్యామ్,డాక్టర్ శంకర్, కొల్లూరు హరినాథ్ నాయుడు పాల్గొన్నారు.

మండలంలోని వాంపల్లిలో ఘనంగా నివాళులర్పించారు. పార్టీ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి చంద్ర రఘునాయుడు, నేతలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తెయ్యనాయుడు వైఎస్ చిత్రపటానికి నివాళులర్పించారు. వడివేలు, జనార్దన్‌రెడ్డి, వెంకటముని, కూలి రవి, గోపి, శివకుమార్, నాగూరయ్య, మోహన్, సురేష్, ఆర్ముగం, అశోక్‌రెడ్డి, బాషా, పుష్ప, వాణెమ్మ పాల్గొన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పేడులో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సర్పంచ్‌లు నల్లపాలెం శివయ్య, మోహన్‌రెడ్డి, జయముని, బత్తిశెట్టి, భరత్, నాగార్జునరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, లోకనాథంరెడ్డి, మునిరత్నంరెడ్డి, దామోదర్‌రెడ్డి, రాజారెడ్డి, కుమార్‌రెడ్డి, రామబత్తెయ్య యాదవ్, వైస్ ఎంపీపీలు జమళ్ల శ్రీనివాసులు యాదవ్, జనార్దన్‌రెడ్డి సర్పంచులు గురవమ్మ, గంగాధరం, పెంచలయ్య, గురునాథం, ప్రభాకర్‌రెడ్డి, గాలి గుణశేఖర్‌నాయుడు పాల్గొన్నారు.

మర్రిమండలో నేతలు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎంపీటీసీ నాగరాజురెడ్డి, మస్తాన్, సుధీర్, మణి, తిరుపాల్, వెంకటముని, ఈశ్వర్ పాల్గొన్నారు. అదేవిధంగా ఎండీ పుత్తూరులో పార్టీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్యయాదవ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాళెం శివయ్య, సర్పంచ్ కందాటి మోహనప్రియ, కోఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, జయముని, మణిరాజు, మునిశేఖర్‌నాయుడు, మురళి నివాళులర్పించారు.



వరదయ్యపాలెంలో పార్టీ శ్రేణులకు కేకు తినిపిస్తున్న నాయకులు

రేణిగుంటలో..

రేణిగుంట: స్థానిక వైఎస్సార్ విగ్రహానికి మండల పార్టీ నేతలు పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ సంధ్య, మండల అధ్యక్షుడు గంగారి రమేష్, సిద్ధిగుంట సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, పేరూరు పురుషోత్తంరెడ్డి, జువ్వల దయాకర్ రెడ్డి, సర్పంచులు నగేషం, మునిశేఖర్‌రెడ్డి, మంజుల, ప్రసాద్ రెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, ఎంపీటీసీలు ఆనందరావు, శశికిరణ్ రెడ్డి, సుందర్‌మూర్తి, మహ్మద్ రసూల్, అబ్దుల్ ఖాదిర్ పాల్గొన్నారు.

సత్యవేడు: దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా పట్టణంలోని మూడు రోడ్ల కూడలిలోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్, పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాలులర్పించారు. కేక్ కట్ చేసిన సంబరాలు జరుపుకున్నారు. పేదలకు అన్నదానం చేశారు. తాడిపత్రి నియోజకవర్గ పరిశీలకుడు బీరేంద్రవర్మ, భానుప్రకాష్‌రెడ్డి, మండల కన్వీనర్ కే.సుశీల్‌కుమార్‌రెడ్డి, కేవీ. నిరంజన్‌రెడ్డి, కె.చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీఎం బాలాజీరెడ్డి, సర్పంచ్ రమేష్, శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీ రవి, మస్తానీ, సెంథిల్, పునీతకుమార్, వీడీ శరవణన్, శ్రీనివాసులు రెడ్డి, మోహన్‌రెడ్డి, రాబర్ట్, శేఖర్, పళని, ఆరూరు శేఖర్, దయాళ్ పాల్గొన్నారు.



కేవీబీపురంలో నివాళి

కేవీబీపురంలో..

కేవీబీపురం: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ శ్రేణులు గజమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. మండల ఉపాధ్యక్షుడు గిరి, నేతలు నందకుమార్, లాల్‌బాబుయాదవ్, దశరథరామిరెడ్డి, బాలసుబ్రమణ్యం, అయ్యప్ప, శాస్త్రిరాజు, జగదీష్, చిరంజీవి పాల్గొన్నారు.

నాగాపురంలో..

నాగలాపురం: పార్టీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ హాజరై పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. నేతలు భానుప్రకాష్ రెడ్డి, చిన్నదొరై, మహేష్‌రెడ్డి, శ్యామ్, ఉదయ్‌కుమార్‌రెడ్డి, మోహన్ మొదలియార్, కులశేఖర్‌రెడ్డి, రాజా, చిరంజీవి, దేశప్పన్, పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడుకండ్రిగలోని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్‌చేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కొణతనేని మణినాయుడు, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి సాయినాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గురునాథం, నేతలు గోపాల్‌రెడ్డి, రవిరెడ్డి, వైస్ ఎంపీపీ బాబురెడ్డి, దేవదాసురెడ్డి, అజయ్‌రెడ్డి, గురవయ్య, జయచంద్రనాయుడు, అశోక్, నాగూర్, కోటేశ్వరరావు, వేంకటేశ్వర్లు, ప్రసాద్‌పాల్ పాల్గొన్నారు.

నానారాయణవనంలో..

నారాయణవనం: మండల కేంద్రంలో సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. పేదలకు అల్పాహారాన్ని వితరణ చేశారు. పార్టీ మండల కన్వీనర్ సొరకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ శివశంకర్, ఎంటీసీలు పొన్నుస్వామి, నేతలు బీరేంద్రరాజు, భానుప్రకాష్‌రెడ్డి, అన్నాదొరై, కిరణ్, రవి, సర్పంచ్‌లు సుబ్రమణ్యంరెడ్డి, ధర్మలింగం, తుంబూరు నాగూరు, తిరువట్యం నాగూరు, మురళి పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: మండల కేంద్రంలో పార్టీ నేతలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి చిన్నా, రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి బొప్పన తిలక్‌బాబు, ఉమ్మడి చిత్తూరు జిల్లా సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి శోభన్ యాదవ్, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు బందిల సురేష్, పెద్దిరెడ్డి మల్లికార్జునరెడ్డి, గిరిరెడ్డి, శివా యాదవ్, పోలయ్య, జిల్లా కార్యదర్శి ఎం టెక్ బాబు, హరిబాబురెడ్డి, నేతలు పృథ్వీ రవి, వీరాస్వామి పాల్గొన్నారు. పెద్ద పాండూరులో సత్యవేడు నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు బందిల సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు దయాకర్ రెడ్డి, మండల ప్రచార కమిటీ కన్వీనర్ చిలమత్తూరు భాస్కర్‌రెడ్డి, నేతలు నక్కా రామకృష్ణ యాదవ్, రాధాకృష్ణ, రమేష్, ప్రతాప్, శ్యామ్ పాల్గొన్నారు.



వాంపల్లిలో నేతల నివాళి



శ్రీకాళహస్తిలో రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నివాళి



ఏర్పేడులో నివాళి



మర్రిమండలో నేతల నివాళి



రేణిగుంటలో నేతల నివాళి



నాగలాపురంలో అన్నదానం చేస్తున్న నూకతోటి



బుచ్చినాయుడుకండ్రిగలో అన్నదానం



నారాయణవనంలో కేక్ కట్ చేస్తున్న రాజేష్

విషజ్వరాలపై అశ్రద్ధ వద్దు

నారాయణవనం: దోమల కాటుతో ప్రబలే విషజ్వరాలపై అవగాహన కలిగి, పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని మండల వైద్యాధికారి దర్శిత్‌రాజ్ అన్నారు. డెంగీ నివారణ మాస ఉత్సవాలు సందర్భంగా మంగళవారం పీహెచ్‌సీ ఆవరణలో క్షేత్ర సిబ్బందితో కలిసి అవగాహన సమావేశాన్ని, ర్యాలీని నిర్వహించారు.



మాట్లాడుతున్న వైద్యాధికారి

మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన

రేణిగుంట: మత్తు పదార్థాలు వినియోగిస్తే కలిగే అనర్థాలపై పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రేణిగుంటలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల సమీపంలో ఉన్న కిరాణా షాపుల్లో తిరుపతి ఈగల్ టీం ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, అర్బన్ ఎస్ఐ అరుణ్‌కుమార్ రెడ్డి సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జెడ్పీ బాలుర హైస్కూల్‌లో విద్యార్థులతో సమావేశమై అవగాహన కల్పించారు.



కిరాణా షాపుల్లో తనిఖీలు

ముక్కంటి సేవలో రాష్ట్ర సమాచార కమిషనర్

శ్రీకాళహస్తి: ఏపీ సమాచార కమిషనర్ అల్లారెడ్డి ఉదయ్‌భాస్కర్‌రెడ్డి కుటుంబ సమేతంగా మంగళవారం జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా వారు ప్రత్యేక రాహుకేతు సర్పదోష నివారణ పూజలను చేయించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



ఆలయం వెలుపల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి

ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయాలి

ఏర్పేడు: ప్రజల చేత ఎన్నుకున్న సర్పంచులు, ఎంపీటీసీలను గ్రామస్థాయిలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని ఏర్పేడు ఇన్‌చార్జి ఎంపీపీ జమళ్ల శ్రీనివాసయాదవ్ కోరారు. ఏర్పేడు ఎంపీడీఓ కార్యాలయం మీటింగ్ హాల్‌లో మంగళవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ గీత తన పదవికి రాజీనామా చేయడంతో తాత్కాలిక ఇన్‌చార్జి ఎంపీపీగా వైస్ ఎంపీపీ జమళ్ల శ్రీనివాసులును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన అధ్యక్షతన మండలమీట్ ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే అధికారిక కార్యక్రమాలలో ఆయా శాఖల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలను ఆహ్వానించి వారి పదవులకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం వివిధ సమస్యలను సర్పంచ్‌లు నల్లపాళెం శివయ్య, మోహనప్రియ, టి.లక్ష్మి, పెంచలయ్య, నారాయణ, వైస్ ఎంపీపీ జనార్దన్‌రెడ్డి ఇన్‌చార్జ్ ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీడీఓ డాక్టర్ సౌభాగ్యం, తహసీల్దార్ భార్గవి, ఈఓపీఆర్డీ రమణకుమార్, సీడీపీఓ కృష్ణవేణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీపీ

ఆకస్మిక తనిఖీలు

శ్రీకాళహస్తి: స్థానిక 1వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఐ గోపి ఆధ్వర్యంలో పలు చిల్లర దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని దర్గామిట్ట, జెడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోని దుకాణాల్లో బీడీలు, సిగరెట్లు అమ్ముతున్నట్లు గుర్తించారు. ఎనిమిది దుకాణాదారులకు చలానాలు విధించారు.

పండ్ల తోటల పెంపకం లాభదాయకం

ఏర్పేడు: పండ్ల తోటల పెంపకం రైతులకు ఎంతో లాభదాయకమని ఎంపీడీఓ డాక్టర్ సౌభాగ్యం అన్నారు. కందాడలో ఉపాధి పథకంలో ఓ రైతు పొలంలో చేపట్టిన మామిడి మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ఆమె శనివారం సాయంత్రం ప్రారంభించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పేరం నాగరాజునాయుడు, ఏపీఓ సుజాత పాల్గొన్నారు.

అర్హులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కనమనంబేడులో అర్హులైన దళితులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి చిన్నిరాజు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం దళితులతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో ఇంటి స్థలాల కోసం ధర్నా చేశారు. స్పందించిన తహసీల్దారు శ్రీదేవి మాట్లాడుతూ ఇంటి పట్టాల విషయమై అర్హులైన వారందరికి ఇంటి స్థలాలు ఇస్తామని తెలిపారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

వరదయ్యపాళెం: మండలంలోని పంచాయతీల అభివృద్ధికి సంబంధించి పురోగతి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీఓ మధుసూదన్, ఎంఈఓ సరస్వతి, పాల్గొన్నారు.

చిన్నాపట్టు హైవేపై కార్లు ఢీ

నాగలాపురం : మండలంలోని చిన్నాపట్టు హైవేపై మూడు కార్లు ఢీకొన్నాయి. మంగళవారం సాయంత్రం మిలటరీకి సంబంధించిన నాలుగు కంటైనర్ లారీలు సీఆర్‌పీఎఫ్ బలగాలతో చిన్నాపట్టు వద్ద హైవేపై చెన్నై వైపు వెళ్తోంది. ఆ సమయంలో ఓ ఆవు కంటైనరు లారీకి అడ్డం రావడంతో కంటైనరు ఆపడంతో వెనుక మూడు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. ఇందులో మూడు కార్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన కార్లను తొలగించారు.

వైభవంగా ప్రదోష పూజలు

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లిల్లిలోని శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పళ్లికొండేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రదోష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆలయంలోని నందీశ్వర స్వామికి, శ్రీ వాల్మీకీశ్వరస్వామికి ఏక కాలంలో పూజలు నిర్వహించారు. ప్రదోష పూజలకు నింద్ర గ్రామానికి శ్రీనివాస మిల్క్ డెయిరీ ఎండీ వాసుదేవనాయుడు, వారి కుటుంబ సభ్యులు ఉభదారులుగా వ్యవహరించారు.



నందీశ్వరునికి పూజలు

రైతు సంక్షేమమే ధ్యేయం

నాగలాపురం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం కొట్టకాడు గ్రామంలోని ఓ రైతు పొలంలో ఎమ్మెల్యే పూలమొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏపీఓ సుధాకర్, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులే ఆరోగ్యదాయకం

ఏర్పేడు: ప్రకృతి వ్యవసాయ ఉత్పుత్తులే ఆరోగ్యదాయకమని రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. పాపానాయుడుపేటలో మంగళవారం మద్రాసు ఫెర్టిలైజర్స్ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు జరిగింది. శ్రీకాళహస్తి ఏడీఏ రమేష్‌రెడ్డి, ఏపీసీఎస్ఎఫ్ ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం, రైతులు పాల్గొన్నారు.

ఏర్పేడు ఇన్‌చార్జి ఎంపీపీగా జమళ్ల శ్రీనివాసులు



శ్రీనివాసులుయాదవ్‌ను అభినందిస్తున్న సర్పంచులు, ఎంపీటీసీలు

ఏర్పేడు: ఏర్పేడు ఎంపీపీ గీత వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేయడంతో మంగళవారం వైఎస్ ఎంపీపీ జమళ్ల శ్రీనివాసులు యాదవ్‌ను తాత్కాలిక ఎంపీపీగా ఎంపీటీసీలు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఆయన్ను ఎంపీపీ చాంబర్‌లో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాళెం శివయ్య, వైస్ ఎంపీపీ జనార్దన్‌రెడ్డి, సర్పంచులు పెంచలయ్య, నారాయణ, మోహనప్రియ, లక్ష్మి ఆయన్ను సత్కరించారు.

రొట్టెల పండుగ



పట్టణంలోని పానగల్‌లో జంలేష ఫిర్ దర్గాలో రొట్టెల పండుగను ఘనంగా నిర్వహించారు. :-శ్రీకాళహస్తి